రేపు జరుగనున్న కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని దేవరాజ్ అర్స్ ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ మద్దతు దారులు బహిష్కరించ నున్నారని తెలుస్తున్నది

ఎ.తిరువిలేకరుల సమావేశంలో పార్లమెంటు సభ్యులు శ్రీ జాఫర్ షరీఫ్ వేదుపై విషయాన్ని మూడవ ప్రాయంగా తెలిపారు

మొత్తం 26 మంది పి.సి.సి. కార్యవర్గ సభ్యులలో తమకు 11 మంది మద్దతు వుందని ఆయన చెప్పుకున్నారు

ముఖ్యమంత్రి కోరిన విధంగా రేపటి సమావేశాన్ని వాయిదా వేయకుండా పి.సి.సి. అధ్యక్షులు శ్రీ కె హెచ్. పాటిల్ తన అభిప్రాయాన్ని రద్దు చేసుకోవాలని భావిస్తున్నారని శ్రీ షరీఫ్ అభిప్రాయపడ్డారు,

రేపటి సమావేశం ఎజెండా లోని అనేక అంశాలు ప్రభుత్వానికి సంబంధించిన వని అందుచేత ముఖ్యమంత్రి లేకుండా ఆ సమావేశంలో పాల్గొనడం వలన ప్రయోజనం వుండకపోదని అన్నారు.

రేపు జరుగుతుంది ఢిల్లీ పెద్దలపిలువనున్నందున సమావేశాన్ని బహిష్కరించాలనే ముఖ్యమంత్రి తెలిపారు. అందుచేత సమావేశాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి కోరారు అయితే శ్రీ పాటిల్ ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు.

రాష్ట్ర వ్యాపితంగా సర్వే సిబ్బంది కోర్కెలదినం

హైదరాబాద్, ఆగస్టు 22

రాష్ట్ర వ్యాపితంగా సర్వే, సెటిల్‌మెంటు అండ్ ల్యాండ్ రికార్డ్సు సిబ్బంది నిన్నటి కోరిన "కోర్కెలదినం" జరిపారని ఆంధ్ర ప్రదేశ్ సర్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి పట్టాభిరామయ్య తెలియచేశారు.

రిటైర్ మెంటుకు ప్రొమోషన్ పర్మిషను రెవిన్యూ డివిజనుకు యివ్వటంగా తీసుకోవాలనేది కూడా సిబ్బంది డిమాండ్లలో వుంది.

కల్తీ నేరానికి జైలుశిక్ష

అవనిగడ్డ, ఆగస్టు 22

అహార కల్తీ నిరోధక చట్టం కింద స్థానిక జ్యూడిషియల్ మజిస్ట్రేట్ శ్రీ ఎస్. ఏ. ప్రసాద్ మందినూనెలో అముదం కల్తీ చేసిన నేరానికి శ్రీ సుగుణ వెంకటరమణయ్యకు 6 నెలల జైలుశిక్ష, రు. 1000 లు జరిమానా విధించారు.

శ్రీ మెంధార్జిదేశాయ్ షిల్లాంగ్ చేరిక

గౌహతి, ఆగస్టు 22

అస్సాం, మేఘాలయాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ భారత వైమానిక దళ విమానంలో నేడు ఉదయం యిక్కడి నుమ్ వంలోని తోర్‌రడార్ విమానాశ్రయంలో దిగగానే ఆయనకు హార్దిక స్వాగతం లభించింది

శ్రీ దేశాయ్‌తో పాటు విద్య, సాంఘిక సాంస్కృతిక వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి రేణుకా దేవి బర్కతాకి గూడా వున్నారు.

వాతావరణం శీతలంగా వున్నప్పటికీ పెద్ద సంఖ్యలో ప్రజలు విమానాశ్రయానికి వచ్చి "మొరార్జీ జిందాబాద్" అని నినాదాలిచ్చారు

ప్రధానికి స్వాగతం చెప్పినవారిలో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ఎస్ సి భుయాన్ మంత్రివర్గ సహచరులు అస్సాం జనతాపార్టీ అధ్యక్షుడు విధాన నాయకుడు శ్రీ గౌరీశంకర్ భట్టాచార్జీ, ఉపనాయకుడు శ్రీ దులాల్ బరువా వున్నారు,

అక్కడి నుండి శ్రీ దేశాయ్, బర్కతాకి ముఖ్యమంత్రితో కలసి హెలికాప్టర్‌లో షిల్లాంగ్ వెళ్ళారు,

శ్రీ దేశాయ్ గౌహతి బయలుదేరే ముందు పార్టీ విమానాశ్రయంలో విలేకరి గవర్నరు, ముఖ్యమంత్రి, మంత్రులు యితర జనతా నాయకులనీడోర్లు చెప్పారు,

మధ్య నిషేధాన్ని మండి గీత వృత్తిని మనుగడయించాలి

సంయుక్త తాలూకా గీత పనివారల మహాసభ డిమాండ్

[విశాలాంధ్ర విలేకరి]

మంగళగిరి ఆగస్టు 22

తరతరాలుగా ఒక వృత్తిగా, కుటీర పరిశ్రమగా కొనసాగి గీత పనివారిని కనుమరుగవుతూ వున్న గీతవృత్తిని మధ్యనిషేధం మండి మినహాయించాలని, కల్లుగీతతో సంబంధంలేకుండా గీతపనివారు నివసించే గ్రామాలకు సహకార పద్ధతిపై యువాలని, టి ఆర్. ఓ పద్ధతిని రద్దుచేసి ఎంతో యోగ్యం చేసిన డిబ్బను తగ్గించాలని ఇటీవల మంగళగిరిలో జరిగిన గుంటూరు తాలూకా గీత పనివారల మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానాలను ఆమోదించింది

మహాసభ శ్రీనివాస కాలేజు కళ్యాణమండపంలో అత్యంత ఉత్సాహవాతావరణంలో జరిగింది మహాసభకు 30 గ్రామాల నుండి 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు గీత పనివారు కొందరు వృత్తిపరికరాలు ధరించి మహాసభకు హాజరవటం అందరిని ఆకర్షించినది

ఈ మహాసభకు ఇంకా సంస్థలకు సంబంధించిన సంఘ పెద్దలు సందేశాలు యిచ్చారు.

మహాసభకు శ్రీ తాళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించారు.

శ్రీ ధర్మ భిక్షం

మహాసభలో రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షులు శ్రీ ధర్మభిక్షం మాట్లాడుతూ దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలను పరిష్కరించకపోవడం వలన వాటిని పట్టించుకోకుండా మద్య నిషేధాన్ని గురించి ప్రధాని శ్రీ దేశాయ్ అడినవిగా చెప్పటం ఆశ్చర్యకరం వుందని అన్నారు. కల్లు సారాని నిషేధించినందువల్ల కార్మికుల సమస్యను పరిష్కరించకపోగా వాటిలో అక్రమాలకు తావిచ్చినట్లు అవుతుంది. ఆ పదార్థం కాలం తగ్గింది సరఫరాచేస్తేలాభం వుంటుంది గాని నిషేధించితే నీరిపోయినట్లే సారా సాంఘికపరిణామాలు వెలుస్తాయి కల్తీ సారాదల్ల మరణాలు సంభవిస్తాయని అన్నారు.

ఇది నైతిక సమస్యకాదు. ఆర్థిక సమస్యగా చూడాలి. దేశంలో 10 కోట్ల మంది తాడిచెట్లు వున్నవి. ఇందులో 50 లక్షల చెట్లు మాత్రమే ఉపయోగించుకున్నము తాటిచెట్టు ఎగుమతిద్వారా ఏటా రెండుకోట్ల రూపాయల విదేశీమారకం వస్తున్నవి. తాటి ఈనెలు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. వీటిని ఆ దేశాలు బ్రష్‌లుగా తయారు చేస్తున్నారు. అందువల్ల ఈ సమస్య లక్షలాది గీత కార్మికుల వృత్తి రక్షణకే కాకుండా ప్రజల ఆరోగ్య రక్షణ, విదేశీ మారకం సంపాదన దృష్టిలో కూడా చూడాలి అన్నాడు.

శ్రీ శ్రీకృష్ణ ప్రసంగం

రాష్ట్ర కమ్యూనిస్టు పక్ష నాయకులు, శాసన సభ కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ పి.ముత్తు పర్వ శ్రీ కృష్ణ మాట్లాడుతూ మన దేశంలో మద్యపానం రాజరోగాలవారి మధ్యప్రదేశ ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి ప్రవేశపెట్టినందుకు కల్లు తాగితే తప్పు పీరా లాగితే తప్పులేదు మంచిది అని చెప్పి శాసన సభ ప్రాంగణంలో బీరాపాపు పెట్టించి శాసన సభ్యులకు నష్టాలు చేశాడు మద్య నిషేధం వలన ఎర్పడిన నష్టాన్ని పూడ్చటానికి ఆయన అశ్యకరంగన్న విధించాడు ఆ కార్యాత మద్యనిషేధం తొలగించినా అమ్మకం అన్న నిలిచిపోయింది తిరిగి మద్యనిషేధం విధించడమంటే ఆవిధి పెరగటం ప్రజలకు ఎన్నులదాం పెరగడం, కల్తీ గాదాతో ప్రజలలోగ్యాలు పెరగటం జరుగుతుండిపరిణామాలు విపరీతంగా పెరుగుతున్నాయి. రెండు కోట్ల మంది గా వున్న చేనేత కార్మికులు వృత్తి కోల్పోయి నష్ట ఏర్పడి నిరాహార వ్రతులు సత్యాగ్రహాలు చేస్తున్నారు ఇటువంటి సమస్యలు పరిష్కరించకపోగా గుత్తపర్యాలకు అనుకూలమైన విధంగా వయసిస్తున్న జనతా ప్రభుత్వ విధానాలను అడ్డుకొని తమ ప్రయోజనాలు కాపాడుకొనడం పేద ప్రజలందరి సమైక్యం కావాలి అని ఆయన అన్నాడు.

అంతకు ముందు కళాలాంధ్ర సర్ ఎడిటర్ శ్రీ నరేంద్రదేవ్ మద్య నిషేధ పట్టాల పూర్వాపరాలను, మద్యనిషేధం వల్ల జరిగే నష్టాలను వివరంగా వివరించాడు

మహాసభకు శ్రీ తుమ్మల నరసింహారావు కలా గీత పనివారల సంఘం అధ్యక్షుడు) శ్రీ కంపాటి సీతారామయ్య పర్వపాములు (కృష్ణాజిల్లా గీత పనివారల సంఘం అధ్యక్షుడు) శ్రీ నాళ్ళ రామకృష్ణయ్య తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) శ్రీ యార్లగడ్డ సుబ్బారావు (జిల్లా రైతు సంఘం కార్యదర్శి) శ్రీ ఆసుల శివ రామకృష్ణయ్య తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి) శ్రీయుతులు కొంకా వెంకటరత్నం ఉద్యోగి తియతిరాజు, పి. రాజారావులు సందేశాలు యిచ్చారు.

వేదికపైన శ్రీయుతులు సోమరింగంగాడ్, శ్రీ ఎటికి కృష్ణమూర్తి (కృష్ణాజిల్లా గీత పనివారల సంఘం కార్యదర్శి) ఆసీనులయ్యారు.

మహాసభలో లోగడ సత్యాగ్రహంలో పాల్గొని జైలుకెళ్ళిన వారిని మాతృ సంస్థలో సన్మానించారు మహాసభ 20 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నది.

బొంబాయి హై నుండి పైపులైన్‌కు అమెరికా కంపెనీకి కాంట్రాక్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

బొంబాయి హై నుండి ఉరాన్‌కు సముద్ర గర్భంలో గొట్టాల మార్గం ఏర్పరచే విదేశీ కాంట్రాక్టర్ విషయమై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది.

ఈ పథకానికి పెండర్లు సమర్పించిన రెండు అమెరికా కంపెనీలో ఒక దానిని ఖరారుచేయ కమిషన్ ఇప్పటికే ఎంపిక చేసింది. ఆ సిఫార్సును ప్రభుత్వం ఎరిగిలి స్తోంది రెండు మూడు వారాల్లో నిర్ణయం జరగుతుంది

గొట్టాలు వేసే పని వచ్చే ఏడాది వర్షాకాలానికి ముందే ముగియాలి. దీని ముగింపు లక్ష్యం 1978 మే 31. అందుకే పని ప్రారంభించాలని ప్రభుత్వం తొందర పడుతోంది

ఈ మార్గం వేసిన తర్వాత పని ప్రారంభమయితే బొంబాయి హై నుండి ఉరాన్‌కు అంటిన వాయువును ముందు మహారాష్ట్ర విద్యుత్ బోర్డుకు సరఫరాచేసి విద్యుత్ ఉత్పాదన జరుపుతారు. అదే సమయంలో ఉరాన్‌లో గ్యాస్‌టర్బైన్ పెట్టడం ఏర్పడుతుంది. త్వరలో ట్రాండే ఎయువుల కర్మాగారానికి సరఫరాలు మొదలవుతాయి

ఆ నాటికి రోజుకు 12 లక్షల ఘనపు మీటర్ల వాయువు అవసరమవుతుంది ఈ లోగా టాటా ధర్మల్ పవర్ స్టేషన్‌కు కూడా వాయువు సరఫరా అవుతుంది. ఇంకనరకు 7 కోట్ల 60 లక్షల ఘనపు మీటర్ల వాయువును ఉత్పత్తిచేసే సిద్ధంగా వుంటుంది. [ఎ పి ఎ]

బఖ్రా ఆయిల్ కంపెనీతో చర్చలు పునఃప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

సంయుక్తరంగంలోని ఆయిల్ ఇండియా లిమిటెడ్ [ఐ ఓ ఎల్] లో బఖ్రా ఆయిల్ కంపెనికున్న 50 శాతం వాటాను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విషయమై తుదివర్షలు ప్రధాన మంత్రివద్ద గత వారాంతంలో ఇక్కడ ప్రారంభమైనాయి

ఐ ఓ ఎల్ లో గ్రేటిసు కంపెనీకున్న అన్నులకు ప్రభుత్వంచెల్లించాల్సిన పరిహారం ఈ చర్చల్లో నిర్ణయిస్తారు.

మూడవ పరిశీలనలో విదేశీ అన్నులు స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయానుసారం ఐ ఓ ఎల్ లో బఖ్రా ఆయిల్ తుట్టెటీ పెట్టుబడి స్వాధీనానికి గత మంత్రివర్గ సమావేశంలో చర్చలు ప్రారంభమయినాయి

విజయవాడ - కడప మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సులు

కడప, ఆగస్టు 22

విజయవాడ - కడప, అనంతపూర్ - విజయవాడ, కడప - తిరుపతి రూట్లలో ఎక్స్ ప్రెస్ బస్సులు త్వరలో నడపబడనున్నాయని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ శ్రీ పి నరసింగరావు ప్రకటించారు

రాయలసీమ ప్రాంతంలో నడుపబడుతున్న బస్ సర్వీసులపై రోడ్డు రవాణా సంస్థ లాభాలు గడించడంలేదని ఆయన తెలిపారు

పెకింగ్‌లో వాన్స్

పెకింగ్, ఆగస్టు 22

చైనా రాజధాని పెకింగులో అమెరికా విదేశాంగమంత్రి సైరస్ వాన్స్ నేటి మధ్యాహ్నం విదేశాంగ మంత్రి హువాంగ్ హువాతో చర్చించారు.

కనాదియాలో హరిజనుల హత్యపై న్యాయవిచారణకు డిమాండ్

మధ్యప్రదేశ్ కమ్యూనిస్టు నాయకుల ప్రకటన

భోపాల్, ఆగస్టు 21

కనాదియా గ్రామంలో ఈ నెల 4 వ తేదీన నలుగురు హరిజనులను తుపాకులతో కాల్చి చంపిన ఘటనపై న్యాయవిచారణ జరిపించాలని మధ్య ప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దాక్షిణ్ గుప్తా డిమాండ్ చేశారు.

నిన్న యిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ జనరాష్ట్రపతి పాలనలో అమలులో విఫలంచెందడమేగాకుండా భూస్వాములను ప్రోత్సహిస్తూండడంవల్ల దేశవ్యాప్తంగా హరిజనులు యిలా వెనుకకుండిన వర్గాలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని భయోత్పాత వాతావరణం నెలకొంటుందని శ్రీ గుప్తా విమర్శించారు

ఒక హరిజన కార్మికుడికి ముక్కు పగిలిపోవు పొడోను, మరొకరి చేతికి కట్టు వున్న వార్తాను ఆయన చూపించారు వీళ్ళను తెగొయిట్ రామ్‌సింగ్ దాడి చేసి గాయపరిచారని చెప్పారు.

వర్టార్‌పూర్ జిల్లాలో హరిజనులపై అత్యాచారాలు జరిగిన మరో ఘటనను సంఘటనలను శ్రీ గుప్తా వివరించారు.

సెప్టెంబర్ 7 నుండి సెప్టెంబర్ 15 వరకు తమ పార్టీ హరిజన హక్కుల పరిరక్షణ వారంగా పాటిస్తుందని ఆ వారంలో హరిజన హక్కుల పరిరక్షణకు విశ్వాస మద్దతు సమీకరణకై ప్రదర్శనలు, జరిగాలని సభలు జరుపుతామని ఆయన చెప్పారు.

హరిజనులు, ఆదివాసులకు కేటాయించిన భూముల నుండి వారిని బలవంతంగా నిలుపుచేయాలని, వారి పంటలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

భూస్వాములు చట్టాన్ని తమ చేతులలోకి తీసుకొనడం ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం విషయమైనా ఛేర్ సింగ్ సంఘటనా కర్తలు దానికి తగిన మార్గాలను అన్వేషించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

హిందూస్తాన్ షిప్‌యార్డ్ కార్మికులకు అదనపు సౌకర్యాల ఒప్పందం వివరాలు

న్యూఢిల్లీ ఆగస్టు 22

విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్ యార్డు కార్మికుల వేతనాల సవరీకరణ సమస్యకు పరిష్కారం వలన కార్మికుల వేతనాల్లో దు. 45 నుండి రు 130 వరకు పెరుగుతుందని, పెడికిరణ అదనపు సంవత్సరానికి రు 21 అనంగా పెరుగుతుందని అధికార పత్రికా ప్రకటనలో తెలియచేయబడింది.

ఒప్పందం ప్రస్తుత నెల నుండి 1980 డిసెంబర్ వరకు అమలులో వుంటుంది. అయితే పునర్వ్యవస్థీకరించబడిన ఈ ఒప్పందం క్రింద వేతన నిర్ణయం 1974 సెప్టెంబర్ నుండి జరుగుతుంది

ఒప్పందం ప్రకారం చేతన స్కేళ్ళు 17 నుండి 6 కు తగ్గింపబడ్డాయి,

ఈ వేతనాల క్రమబద్ధం చేయటంగా విశాఖపట్నంలోని భారీ హెవీప్లేట్ అండ్ వెసెల్స్‌లోని పద్దతినే అనుసరించడం జరిగింది.

మూడు నెలల ప్రమాణ వేతనము ధరల సూచిక 1960.100) 362 పాయింట్లు దాటితే కదుపుభత్యం చెల్లింపు మళ్ళీ పునఃపరిశీలనచేసేందుకు ఈ ఒప్పందంలో అవకాశం కల్పించబడింది.

ప్రస్తుతం ప్రభుత్వరంగ పరిశ్రమలలో పాయింటుకు రు. 1.30 పైసలు చెల్లిస్తున్నారు. ఒక వేళ దీని ప్రభుత్వం పునఃపరిశీలనచేసేపక్షంలో అదేరీతి ఈ కార్మికులకు కూడా వర్తిస్తుంది.

మూడవ వేతన కమిషన్ సిఫారసుల ప్రకారం ప్రస్తుతం కార్మికులకు లభిస్తున్న వెలువు, ప్రయాణ రాయితీలు, క్యాంటీన్ సౌకర్యాలు, ఫ్రీ సర్వీసెస్ లాంటివి కూడా అమలులో వుంటాయి.

విశాఖపట్నంను 'బి' క్లాసు నగరంగా ప్రకటించే పక్షంలో ఇంటి అద్దె అలవెన్సు 15 శాతంకు పెంచబడుతుంది,

ఈ కొత్త ఒప్పందం వలన దాదాపు 5200 మంది కార్మికులు ప్రయోజనం పొందుతారు. ఇందువలన వార్షిక వ్యయం దాదాపు రు. 70 లక్షలు పెరుగుతుంది.

కార్మికులు వసులకు హాజరైయ్యేందుకు దూరంతో నిమిత్తం లేకుండా ప్రతికార్మికునికి నెలకు రు 20 చొప్పున ప్రయాణ అలవెన్సు చెల్లించబడుతుంది. అయితే క్వార్టర్స్‌లో లేకుండా అయిదవున్న కార్మికులకే ఇది వర్తిస్తుంది.

కొత్తగూడెంలో సహకార కేంద్ర బ్యాంకు ముందు సమ్మెచేస్తున్న ఉద్యోగుల ప్రదర్శన



కేంద్ర సహకార బ్యాంకు సిబ్బంది రిలే నిరాహారదీక్ష

రాజమండ్రిలో

రాజమండ్రి, ఆగస్టు 22

కేంద్ర సహకార బ్యాంకుకు చెందిన ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వి. రాజారావు, శ్రీ కె. వెంకటరావు నేడిక్కడ రిలేనిరాహారదీక్ష జరిపారు.

తమ సమస్యల పాలనకై బ్యాంకుఉద్యోగులు ప్రారంభించిన ఆందోళనలో భాగంగా వారు నిరాహార దీక్ష జరుపుతున్నారు.

రాష్ట్రంలో కేంద్ర సహకార బ్యాంకు సిబ్బంది సమ్మె 5 వ రోజున కూడా కొనసాగుతుంది.

యూనిట్ 18 వ రెండు గంటలపాటు సమ్మె చేశారు.

సమ్మె చేసిన ఉద్యోగులు పట్టణంలో ప్రదర్శన జరిపారు.

అనంతపురంలో బ్యాంకు ఉద్యోగుల 2 గంటల సమ్మె

అనంతపురం, ఆగస్టు 22

ఆంధ్రా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపుమేరకు యూనిట్ 18 వ పట్టణంలోని వివిధ బ్యాంకుల ఉద్యోగులు రెండు గంటలపాటు సమ్మె చేశారు.

బ్యాంకు ఉద్యోగులు జరిపిన ప్రదర్శనలో బి యస్. వి ఇ సి., యస్ బి టి, సిండికేట్, రు బెందినవారు కూడా పాల్గొన్నారు.

సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల నిరవధిక సమ్మె

అనంతపురం సహకార సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులు యూనిట్ 18 నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

మదనపల్లిలో

ఎ. ఐ. టి ఇ ఎ. పిలుపు మేరకు మదనపల్లిలో వివిధ బ్యాంకుల ఉద్యోగులు ఇతరులు ఉర్దూలో ప్రమాణ స్వీకారాలు తెలియచేశారు.

ఉర్దూకు 'ద్వితీయ అధికారభాష' ప్రతిపత్తికి చరణ్ సింగ్ వ్యతిరేకత

న్యూఢిల్లీ ఆగస్టు 22

నిన్న రాత్రి ముగిసిన జనతాపార్టీ కార్యవర్గ సమావేశంలో ఉర్దూకు రెండో భాష హోదాను కొన్ని రాష్ట్రాల్లో కల్పించాలన్న అంశాన్ని హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ తీవ్రంగా వ్యతిరేకించారు.

ఈ పక్షపాత ధోరణకు అనుకూలత తెలిపిన వారిలో శ్రీ పీలూమోడి, శ్రీ బిజూ పట్నాయక్ వున్నారు,

శ్రీ చరణ్ సింగ్ ఈ వక్రతిపాదనను వ్యతిరేకిస్తూ కోనసభల్లో ఉర్దూ భాషను అభివృద్ధికి, అభ్యుదయానికి పూర్తి కార్యాలు తీసుకోవలసిందేనని అన్నారు.

జనతాపార్టీని బలపరచిన ముస్లిం మహిళ కూడా ఉర్దూకు రెండో భాష హోదాను కల్పించాలని కోరడం జరుగలేదని శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు

ఈ అంశంపై గుజారాల్ కమిటీ నివేదికను ప్రకటించి, అమలు చేయాలని శ్రీ మజర్ మొహమ్మద్ మిర్జా సూచించారు (ఎ ఎన్. వి జె టైడ్) కార్యదర్శిగా గత ప్రభుత్వం ఈ కమిటీని నియమించింది,

మరొక సభ్యుడు ప్రసంగిస్తూ లెక్కలేదన్న ప్రకటనలు ఉర్దూలో ప్రమాణ స్వీకారాలు తెలియచేశారు.

బొరు నారాయణరావు హత్య కేసులో ముద్దాయిలకు శిక్షలు

హైదరాబాద్ ఆగస్టు 22

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకా డిగోదారం గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శ్రీ బొరు నారాయణరావును హత్యచేసిన కేసులో ఒకరికి 7 సంవత్సరాలు, నలుగురికి 2 సంవత్సరాల చొప్పున జైలు శిక్షను విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి తీర్పు ఇచ్చారు

1976 అక్టోబరు 18 న ఐదుగురు గుండాలు గ్రామగ్రామాలు దాడిచేసి తీవ్రంగా కొట్టగా, వారం రోజుల తర్వాత ఆగస్టు 12 వ తేదీ ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు

సర్రోండ జిల్లా నెమ్మల కొడ్డలో జరిగిన 17 నుండి ఆగస్టు 12 వరకు విచారణ జరిగింది.

రాజనేని బాస్కరరావు, రాజనేని రామారావు, మాదవరం రంగయ్య, తుంబురి ఆలవయ్యలకు రెండేసి సంవత్సరాలు, రాజనేని నాగయ్యకు ఏడు సంవత్సరాల శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. [ఎ పి]

రంగస్థల కళాకారులచే మంత్రికి మెమొరాండం

రాజమండ్రి, ఆగస్టు 21

తూర్పు గోదావరిజిల్లా రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీయుతులు ఎస్. వి. ఎల్ నరసింహారావుల వి. వి. రమణ, శ్రీమతులు కె. మాణిక్యకుమారి, వై. అమ్మాజీలు పి. హెచ్. లలితాదేవి సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ బాటం శ్రీరామమూర్తికి రంగస్థల కళాకారుల సమస్యలపై ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

మంత్రి బాటం శ్రీరామమూర్తి కళాకారుడు అక్కడ స్థలాలు మంజూరుచేస్తూ ఉత్తర్వులు సంపాదిస్తామని చెప్పారు.

విద్యాశాఖమంత్రి శ్రీ యం. వి. కృష్ణారావుకు సమర్పించిన విజ్ఞాపనపై దేవాలయాలలో నాటక ప్రదర్శనకు ఉత్తర్వులు తెప్పిస్తామని చెప్పారు

దేవాదాయశాఖమంత్రి శ్రీ దొక్కా రావుకి సమర్పించిన విజ్ఞాపనపై దేవాలయాలలో నాటక ప్రదర్శనకు ఉత్తర్వులు తెప్పిస్తామని చెప్పారు

విస్సన్నపేటలో విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థుల విజయం

విస్సన్నపేట, ఆగస్టు 22

తిరువూరు తాలూకా విస్సన్నపేట జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థి యూనియన్ అధ్యక్షులుగా విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థి శ్రీ యస్ రామారావు, స్కూలు విద్యార్థుల వైస్‌లీడరుగా శ్రీ ఎస్ సర్వేశ్వరరావు ఎన్నికయ్యారు.

పార్టీ కార్యక్రమంపై శిక్షణా తరగతులు

హైదరాబాద్ ఆగస్టు 22

అధ్యాయకారణాల వలన ఆగస్టు 26 30 తేదీల మధ్య జరుగవలసి

'శ్రీమతి గాంధీ రాజకీయ జీవితం ముగిసినట్లే'

—శ్రీ జయప్రకాశ్ నారాయణ్

న్యూయార్క్, ఆగస్టు 21

శ్రీమతి ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ముగిసినట్లేనని వ్యక్తిగతంగా తాను భావిస్తున్నానని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

"ఆమె తిరిగి రాజకీయ రంగంలో పునఃప్రవేశించగలదని నేను భావించడంలేదు" అని ఆయనన్నారు.

"నాయకత్వం నుండి ఆమెను తొలగించినట్లయితే కాంగ్రెస్‌కు కూడ అవకాశం వుంటుందను కోవటంలేదు. వారికి కొత్త నాయకులురావాలి, వారు ముందుకు రావాలి. తాను చాలా హానికరంగచేశానని శ్రీమతిగాంధీ గుర్తించేటట్లు చేయాలి, రాజకీయ రంగం నుండి ఆమె వైదొలగటం మంచిది" అని అన్నారు.

న్యూయార్క్‌నుండి వెలువడే సదితర మాసపత్రిక "ట్రూత్ ఇండియా" పత్రికా విడుదలకిచ్చిన ఇంటర్వ్యూలో శ్రీజయప్రకాశ్ పై అభిప్రాయాలను తెలిపారు. ఈ ఇంటర్వ్యూ జూలై మధ్యభాగంలో చేసారట. జనతా పార్టీ, ఆ ప్రభుత్వానికి సంబంధించిన ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ మొరార్జీ దేశాయి నాయకునిగా ఎన్నిక చేయడంలో మంచి దయుందని తనకు యిచ్చిన అవకాశంతో తాను ఆయన్ను ఎన్నిక చేసినందుకు గర్విస్తున్నానని శ్రీ జయప్రకాశ్ నారాయన్ చెప్పారు

ముఖ్య ఆంతరంగిక సమస్యలు లాంటివి పేర్కొనే ఎజేండాలు జనతా పార్టీలో, ప్రభుత్వంలోవున్నప్పటికీ అవివేకమయ్యే ప్రమాదం లేదన్నారు

శ్రీమతి గాంధీని ప్రత్యేక హోదాతో చూడకూడదని అన్నారా అని విలేకరులడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, "ఏ దారణ సంఘం కొన్ని నిర్ధారణలు రావచ్చు మీకు వ్యక్తిగతంగా హాని చేసిన వ్యక్తిని క్షమించవచ్చు

ఐతే దేశ నాయకుడు/నాయకురాలు ఒక తప్పు చేస్తే క్షమించడం వుండకూడదు" అన్నారు

1974 లో పోరు ఉద్యమానికి సంబంధించిన ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ నారాయణ్ అత్యవసర పరిస్థితి ప్రకటించి దెబ్బకొడతారని తాము ఊహించ లేదన్నారు

అలహాబాదు హైకోర్టు తీర్పు తర్వాత శ్రీమతి ఇందిరాగాంధీ రాజీనామా చేసి, సుప్రీం కోర్టు తీర్పు కొరకు వేచివుండవలసిందన్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ, మా ఎజండా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యానికి ఓటు చేశారని, ప్రపంచ మొత్తానికి ఉత్తేజం కలిగిందా రన్నారు

వారతదేశ అత్యవసరపరిస్థితి విధానంగూర్చి చెబుతూ శ్రీ మొరార్జీ దేశాయ్ ఏకతనను అమోఘమైనదన్నారు కాంతియుత ప్రయోజనమూ, యుద్ధ ప్రయోజనమూ అన్న దానిమధ్య పెద్ద తేడాలేదని దాన్ని ప్రమాద కరమయిన అయోధంగా సులభంగా మార్చివేయవచ్చునని శ్రీ నారాయణ్ చెప్పారు.

"నెహ్రూపై దాడి"

శ్రీ నెహ్రూ జవహర్‌లాల్ నెహ్రూపై వస్తున్న తీవ్ర వ్యాఖ్యలు, తాన్ని తన్నడానికి జరుగుతున్న ప్రయత్నాలను ప్రస్తావించి ఈ రోజుని ప్రోత్సహించవచ్చునా అని విలేకరులు ప్రశ్నించారు

"చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలు పాత్ర వహ్యాన్ని అన్వేషించడం ఇది దురుద్దేశ్యంతో కాకుండా గతాన్నిగూర్చి మరింతగా వాస్తవాన్ని వెలుడించడానికి, మన చరిత్రలను అవగాహన చేసుకోవడానికి అయితే అందువల్ల హాని ఏమీలేదు.

"అయితే ఈ రోజుల్లో కొందరు నెహ్రూ వ్యతిరేక దాడిచేస్తున్నారు. నెహ్రూను మెరుగ్గా అర్థంచేసుకోడానికి, అయనతప్పులు తెలుసుకోడానికి ప్రయత్నించాలి. నెహ్రూను దీర్ఘకాలంగా పూజిస్తున్నారు. దురుద్దేశ్యంతో కాకుండా ఆ ప్రమాణాన్ని కొంత కొత్త పెట్టడం మంచిదే" అని శ్రీ జయప్రకాశ్ నారాయన్ అన్నారు.

రు. 10,000/- విలువగల బహుమతులు గెలవండి
(ఎంట్రీ ఫీ లేదు)

మొదటి బహుమతి యమోది మోటార్ సైకిల్ లేక లెబిలిన్ పెట్ 2 వ బహుమతి: ట్రాన్సిస్టర్‌తో సేవింగ్స్ లేక రెడియోగ్రాం 3 వ కన్సోలేషన్ బహుమతి: 300లేక ఎక్కువ రు 320/- లబేసి ఎన్వ్‌మోడల్ ట్రాన్సిస్టర్ పెట్టు సగం ధరకే. 4వ బహుమతి: 500 లేక ఎక్కువ రు. 280/-లు లేపి ఎన్వ్‌మోడల్ ట్రాన్సిస్టర్‌లు సగం ధరకే ప్రమోటర్ల నిర్ణయమే చివరిది ఏ సొల్యూషన్స్‌కు సంబంధంలేని సొల్యూషనుకు మొదటి బహుమతి ఇవ్వబడును. సరిపోలిన వాటికి కన్సోలేషన్ బహుమతి ఇది అమ్మకం ప్రాతిపదిక మాత్రమే

సొల్యూషన్—62
8 | 23 | 20 | 11
18 | 13 | 14 | 17
15 | 16 | 19 | 12
21 | 10 | 9 | 22

విధానము: సాదా కాగితంపై 16 పదరంపు గళ్ళనుగిసి 2 నుండి 17 వరకు గల అంకెలతో ఒక అంకె ఒకసారి మాత్రమే వుపయోగించి ఎటువంటి మొత్తం 38 వచ్చునట్లు పూరించాలి గెలుపొందినవారికి ప్యాకింగ్ ఛార్జీల నిమిత్తం తెలుపబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీని పంపాలి. అన్ని ఎంట్రీలకు జూడిషిషన్ పిల్లి కోర్టుల భౌగోళిక పరిధిలోనే వుంటుంది ముగింపు తేది 19.9 77.

International Sales Corporation
2285, The Bageechee of Raghunath, Sadar Bazar, Delhi-6.

దక్షిణ మధ్య రైల్వే

మీ క్లెయిమ్‌ల పరిష్కారానికి
మాకు సాయపడండి!

రైల్వేలో రవాణాకు బుక్ చేసిన వస్తువులు / పార్శిళ్ళు పోయినా, నష్టపోయినా దెబ్బతిన్నా, తెరవరి చేయని వాటికి నష్టపరిహారం క్లెయిమ్‌ను వీటిని బుక్ చేసిన 6 నెలలోపల అని చెరవలసిన స్టేషన్ వున్న ప్రాంత డివిజనల్ క్లెయిమ్స్ ఆఫీసరుకు క్లెయిమ్ నోటీసు ఎకనాలెడ్జిమెంట్‌తో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా జారీ చేయవలయును క్లెయిములు కొరకు ఉద్దేశించిన పోస్టర్ ఎకనాలెడ్జిమెంటు స్లిప్‌పై బుకింగ్ వివరాలు పొందు పరచాలి ఈ క్లెయిములను నకారణములో చేయడం జరిగిందా లేదా అనే వివాదం ఎర్పడినా తలెత్తితే దానిని పరిష్కరించుకొనేందుకు ఈ వివరాలు సహాయ పడతాయి క్లెయిమ్ లెటర్‌లో బుకింగుకు సంబంధించిన పూర్తి వివరాలుండాలి అంటే రైల్వే రసీదు నెంబరు, ఇన్వాయిస్ నెంబరు లేదా పార్శిల్ పే బిలు నంబరు, బుక్ చేసిన తేదీ, చేరవలసిన గమ్యం, వస్తువు వివరాలు క్లెయిమ్ యొక్క విలువ ఈ క్లెయిమ్ వస్తువు తెరవరి చేయనందుకా లేక పాక్షికంగా తెరవరి చేసినందుకా లేక నష్టం సంభవించినందుకా అనే వివరాలు వుండాలి

వస్తువులు లేదా పార్శిళ్ళు తీసుకునే సమయంలో ఏమైనా తడుగులు లేదా నష్టం జరిగినట్లు అనుమానం వచ్చినట్లయితే మాకు వాటిని తెలియిచ్చవలసిందిగా కోరుతూ వ్రాతపూర్వకంగా దరఖాస్తును యివ్వవలసి వుంటుంది రైల్వే సిబ్బంది తప్పనిసరిగా మీతోడుగుగు. లేదా నష్టంజరిగినట్లు సర్టిఫికెట్ యివ్వాలి లేనట్లయితే తెరవరీ పుస్తకాలలో తగిన రిమార్కులు వ్రాసి ఆ రిమార్కులు వ్రాసిన మీద యివ్వడం జరుగుతుంది క్లెయిమ్ లెటర్‌లో తప్పని సరిగా తడుగు లేదా నష్టం సర్టిఫికెట్ లేదా స్టేషన్ మాస్టరు సర్టిఫై చేసిన తెరవరీ బుక్కు రిమార్కుల ప్రతివిగాని తప్పనిసరిగా జతపరచాలి. క్లెయిమ్‌ను త్వరితంగా పరిష్కరించేందుకు గాను క్లెయిమ్‌తో పాటు ఈ క్రింది డాక్యుమెంట్లను పొందుపరచాలి.

1 అసలు వస్తువులను లేదా పార్శిళ్ళ లేక లగేజి పూర్తిగా తెరవరీ చేయని పక్షంలో రైల్వే రసీదు/పార్శిల్ పేబిల్లు/లగేజ్ టిక్కెట్లు ఒరిజినల్ ప్రతిని జతపరచాలి.

2 రైల్వేస్టేషన్ సిబ్బంది జారీచేసిన తడుగు/నష్టం ఒరిజినల్ సర్టిఫికేట్ లేక తెరవరీ తీసుకొనే సమయంలో తెరవరీ బుక్కులో వ్రాసిన రిమార్కుల సర్టిఫైడ్ కాపీ జతపరచాలి

3 పెట్టి లేక బిజిక్ ఒరిజినల్ లేక సర్టిఫై చేసిన కాపీ

4 క్లెయిమ్ చేసిన వ్యక్తి కన్‌సైనీ కాకపోయినట్లయితే లేక రైల్వే రసీదు/పార్శిల్ పేబిల్ లాస్టు ఎండార్సి కానట్లయితే క్లెయిమ్ నష్టపరిహారం పొందేందుకు అధికారమిస్తూ కన్‌సైనీ లేక లాస్టు ఎండార్సి లేదుకను (చేరవలసిన స్టేషన్ సిబ్బందిచే అపెరు చేయబడినలేఖ) అందజేయాలి.

5 తడువాత కనుగొన్నట్లయితే ఆ వస్తువులను తెరవరీ తీసుకుంటాము, నష్టపరిహారాన్ని వాపసు యివ్వడము హామీ యిచ్చే పత్రాన్ని తెరవరీ చేయని, లేదా పాక్షికంగా తెరవరీ చేసిన వస్తువులు/ పార్శిళ్ళు/ లగేజీలకు సంబంధించి యివ్వవలసి వుంటుంది

6 రైల్వే రసీదు/పార్శిల్ పేబిల్లు/లగేజిటికెట్ ఒరిజినల్ పోయినట్లయితే స్టాంపు వేసిన డ్యూప్లికేట్ సిద్ధపరచి సమర్పించాల్సి వుంటుంది

క్లెయిమ్స్ ఆఫీసరు రిమైండర్లు (వాసేకస్తులు బుకింగుకు సంబంధించిన పూర్తి, వర్తమాన వివరాలు తెలియజేయడం క్లెయిమ్స్ ఆఫీసు రికార్డు నెంబరు వేయడం మర్చిపోవద్దు

చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్,
సికింద్రాబాద్.

PUB 220/77-78

ఈ ఏడాది ఎరువుల వాడకం 18.1 శాతం పెరిగే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎరువుల వినియోగం గత సంవత్సరంకన్నా 18.1 శాతం అధికంగా వుంటుందని అంచనా

నైట్రోజన్ ఎరువుల వినియోగం 15 శాతం, ఫాస్ఫేట్ ఎరువుల వినియోగం 18.7 శాతం పొటాష్ ఎరువుల వాడకం 40.6 శాతం పెరుగుతుందని భారత ఎరువుల అసోసియేషన్ తయారుచేసిన అంచనాలు తెలుపుతున్నాయి

ఈ సంవత్సరంలో దేశం మొత్తంమీద 28.26 లక్షల టన్నుల నైట్రోజన్ ఎరువులు 7.54 లక్షల టన్నుల ఫాస్ఫేట్ ఎరువులు, 4.48 లక్షల టన్నుల పొటాష్ ఎరువుల వినియోగం వుంటుందని అంచనా వేశారు

ఈ సంవత్సరం నైట్రోజన్ ఎరువుల ఉత్పత్తి 22 లక్షల టన్నులు (గత సంవత్సరం 18.57 లక్షల టన్నులు), ఫాస్ఫేట్ ఎరువుల ఉత్పత్తి 7.3 లక్షల టన్నులు (గత సం॥ 4.78 లక్షల టన్నులు) వుంటుందని అంచనా పొటాష్ ఎరువులు దేశంలో ఉత్పత్తి కానందున మొత్తంగా దిగుమతి చేసుకుంటున్నారు

గత సంవత్సరం 24.57 లక్షల టన్నుల నైట్రోజన్ ఎరువులు 6.35 లక్షల టన్నుల ఫాస్ఫేట్ ఎరువులు, 3.18 లక్షల టన్నుల పొటాష్ ఎరువులు వినియోగించబడ్డాయి

1976-77 లో దేశంలో ఎరువుల ఉత్పత్తి వినియోగం కూడా గణనీయంగా పెరిగింది గత ఐదేళ్ళలో స్థిరమైన భవిష్యత్తు దృష్ట్యా గత ఏడాది ఎరువుల వాడకం పెరగడం ప్రోత్సాహకరంగా వుంది.

వినియోగం పెరిగిన దామాషాలో దేశంలో ఉత్పత్తి కూడా పెరిగింది

1975-76 లో 9.51 లక్షల టన్నులు నైట్రోజన్ ఎరువులు దిగుమతిచేసుకోగా, 1976-77 లో 7.5 లక్షల టన్నుల దిగుమతి జరిగింది అలాగే ఫాస్ఫేట్ ఎరువుల దిగుమతి కూడా అదే కాలంలో 3.26 లక్షల టన్నుల నుండి 2.3 లక్షల టన్నులకు తగ్గింది.

ఎరువుల వాడకం పెరుగుదల గత ఐదేళ్ళలో 5.4 శాతం కన్నా వుంది 1976-77 లో నైట్రోజన్ వంట భూమిలో హెక్టారు 1 కి ఎరువుల వినియోగం 20.1 కిలోలు మాత్రమే. అనేక వర్ధనూన దేశాల స్థాయికన్నా యిది చాలాతక్కువ.

కేరళ ముందంజ

(1 వ పేజీ తరువాయి)

చేపేదుకు స్పష్టమైన కార్యక్రమాలు లేవు అభివృద్ధి సంస్థ రాష్ట్రాలు విస్తృత రైతుల అభివృద్ధి సంస్థ మార్జినల్ రైతులు, స్వయం సాయ కార్మికుల అభివృద్ధి సంస్థలవంటి కేంద్ర పథకాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాయి. పలితంగా, కొన్ని రాష్ట్రాలలో భూములు కేటాయించబడిన పేదకుటుంబాలు తమ భూములను యితరులకు అమ్మివేసే వైఖరి పెరిగింది

ఏ మి బెంగాల్, బీహార్, రాజస్థాన్ వంటి కొన్నికొత్తరాష్ట్రాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎదుర్కొంటూ గ్రామీణ పేద ప్రజల, ప్రత్యేకించి హరిజనుల ఆదివాసుల భూములు అమ్మకాలను అరికట్టేందుకు పటిష్టవంతమైన ఎత్తుగడలు తీసుకురావాలని ఆలోచిస్తున్నాయి.

రాష్ట్రాలనుండి ఈ క్రింది విధమైన రిపోర్టులు అందాయి 1973 జూన్ 8 న అమలులోకి వచ్చిన సవరించబడిన భూగరిష్ట పరిమితి చట్టంమేరకు ఉత్తర ప్రదేశ్ లో 2.45 046 ఎకరాలు మిగులు భూమిగా ప్రకటించారు.

దీనిలో ప్రభుత్వం 2,06 446 ఎకరాల భూమి స్వాధీనం చేసుకోగా, అందులో 62,044 ఎకరాల భూమి సాగుకు పనికి రాదు భవిష్యత్తులో పథకం ప్రకారం పనికి యోగించు కోడానికి 29 472 ఎకరాల భూమి కేటాయించబడింది. 1976 జూన్ నాటికి 1 26,408 ఎకరాల భూమిని 1,25 013 మందికి కేటాయించారు. పై అంకెల ప్రకారం సగటున ఒక్కొక్క వ్యక్తికి ఎకరం భూమి మాత్రమే పంపిణీ చేయబడింది. ఇదే కాలంలో గోవధ భూములు 14 85 005 ఎకరాలు 17 33 621 మందికి కేటాయించబడ్డాయి గోవధ భూములు పంపిణీ చేయబడ్డ వ్యక్తులు ఆ భూములను యితరులకు బదిలీ చేసే హక్కులేదు రాష్ట్రంలో 40 లక్షల మంది భూమిలేనివారు వుండగా పై భూముల పంపిణీవల్ల 19 లక్షలమందికి మాత్రమే భూములు లభించాయి.

ఇదేవిధంగా రాష్ట్రంలో 12,12 014 అతి హీన వర్గాల కుటుంబాలకు నివేశన స్థలాలు యిచ్చారు. అయితే వీటిలో 9,837 కుటుంబాలకు యింకా స్థలాలు స్వాధీనం చెయ్యలేదు.

"ఆందోళన్" చిత్రానికి వినోదపు పన్ను మినహాయింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

క్విజ్ ఇండియా పుస్తకాన్ని చిత్రీకరించిన "ఆందోళన్" చిత్రానికి నాటి కాంగ్రెసు ప్రభుత్వం విచిత్రమైన అభ్యంతరాలు తెలిపింది.

నాయకులందరూ జైళ్ళలో వుండి ప్రజలకు మార్గదర్శకత్వం వహించడానికి ఎవ్వరూ లేనప్పుడు ప్రతి వ్యక్తి నాయకుడిగా మారి పోరాటానికి వ్యతిరేకంగా ప్రోత్సాహాలని జవహర్‌లాల్ నెహ్రూ చెప్పారు అని నివేదికలో ఒక పాత్ర తన సహచరుడికి చెప్తూంది ఈ దృశ్యానికి నాటి ఎరువుత్వం అభ్యంతరం చెప్పింది

ఈ చిత్రాన్ని గత ప్రభుత్వం నిషేధించింది, దీనికి "ప్రచారంగా విద్యా పరమైన విలువ ఉందని ప్రస్తుతం సెన్సార్ బోర్డు దీనికి సర్టిఫికెట్ ఇచ్చింది.

దీనిపై వినోదపు పన్ను మినహాయిస్తూ కేంద్ర సమాచార ప్రసార శాఖ సిఫారసు చేసింది. అనేక రాష్ట్రాలు "ఆందోళన్"పై ఈ పన్ను తొలగించాయి.

భారత్‌తో సంబంధాల పటిష్టతకు సోవియట్ ప్రజల ఆసక్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 22

భారత - సోవియట్ మైత్రీ సంబంధాలను పటిష్టపరచం చేసుకోవాలని సోవియట్ ప్రజలు చిత్తశుద్ధితో కోరుకుంటున్నారని 15 రోజులపాటు సోవియట్ పర్యటించి తిరిగి వచ్చిన ఆయిదుగురు సోవియట్ లాండ్ వారికి నెహ్రూ అవార్డు విజేతలు యిక్కడచెప్పారు

సోవియట్ ప్రజల్లో తనకు చిత్తశుద్ధి కలిగించిందని, గత కొద్ది సంవత్సరాలుగా ఆ దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అవార్డు విజేతల ప్రతినిధివర్గం నాయకుడు కలకత్తాకు చెందిన జర్నలిస్టు శ్రీ వివేకానంద్ ముఖర్జీ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

ఈ ప్రతినిధివర్గం, మాస్కో, లెనిన్‌గ్రాడ్, కీవ్ తదితర నగరాలను సందర్శించి సోషలిస్టు సమాజంలో సాధిస్తున్న సర్వతోముఖాభివృద్ధిని తెలిసికొన్నారు.

సోవియట్‌లో మహిళలు గ్రామాలు నడవడం చూసి ఆశ్చర్య పోయానని, భారత్‌లో పురుషుల ఆధిక్యత ఉండే రంగాలలో కూడా అక్కడ స్త్రీలు పోటీ పడుతున్నారని ప్రతినిధి వర్గంలోని మహిళ, ప్రముఖ మహిళా రచయిత్రి డాక్టర్ యం శీలావతి చెప్పారు.

ఒక సోషలిస్టు సమాజంలో మాత్రమే మహిళలు పురుషులతో సమాన స్థాయిలో పని చేయగలరన్న అభిప్రాయానికి తాను వచ్చానని అమెఅన్నారు

కీలక రంగాలలో సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టిట్యూట్ స్థాపకులు మానసికశాస్త్రవేత్త డాక్టర్ ధీరేంద్రనాథ్ గంగూలీ మాట్లాడుతూ కేరళలోని నాడీమండల శాస్త్ర సంస్థనుదాని అభివృద్ధినిచూసి ముగ్ధుడనయ్యానన్నారు:

ఈ ప్రతినిధివర్గంలో యింకా మూర్తి రచయిత నారాయణదేశాయి, భరత్ దండ్రి దత్తర్జీ, ఆర్థికవేత్త రచించిన శ్రీ సుబ్బ ప్రభాకర్‌లున్నారు

భారత, సోవియట్ సాంస్కృతిక సంబంధాలను ప్రోత్సహించడంలో దోహదపడిన వ్యక్తులకు భారతీయులకు సోవియట్ లాండ్ ఎత్తిక ఈ అవార్డులను ప్రదానం చేస్తుంది.

ఆంధ్ర - ఒరిస్సాలలో వందకోట్ల టన్నుల బాక్సైట్ నిధులు

అల్యూమినియం కర్మాగారాల ఏర్పాటుకు యత్నం

హైదరాబాద్, ఆగస్టు 22

ఆంధ్ర ప్రదేశ్ లోనూ, పొరుగునున్న ఒరిస్సాలోనున్న దారిదాక్సైట్ నిక్షేపాలపై అభివృద్ధి చెందిన దేశాల ఆసక్తి అధికమవుతోంది,

ఇక్కడ వంద కోట్ల టన్నుల బాక్సైట్ నిధులున్నాయని అంచనా,

ఇప్పటికే అనేక దేశాలు ఈ నిధుల గురించి వాకబు చేశాయని ఇక్కడి కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి బాక్సైట్, అల్యూమినియం ఎక్కువగా అవకాశాలు అధికంగా ఉన్నాయని వారన్నారు,

కొన్ని ప్రాంతాల్లో వివరంగా అధ్యయనం సాగింది, ఆయా చోట్ల 7 కోట్ల టన్నులకు పైగా బాక్సైట్ వెలికితీసే అవకాశం ఉంది,

ముడి బాక్సైటు ఎగుమతికి కేంద్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది. కాని దిన్ని అల్యూమినియం రూపంలో ఎగుమతిచేస్తే చాలా లాభపాటిగా ఉంటుందని భావిస్తోంది విదేశీ సహకారంతో అల్యూమినియం కర్మాగారాల ఏర్పాటుకు యత్నిస్తున్నారు. ఈ తూర్పు కోస్తా బాక్సైటు నిధులను వెలికితీసే ఎత్తైనగా భారత్ అల్యూమినియం కంపెనీ (భాల్కో) ని నియమించారు.

ఏటా అదులక్షల టన్నులు ఉత్పత్తిచేసే రెండు అల్యూమినియం కర్మాగారాల స్థానానికు రు. 450 కోట్ల పెట్టుబడి కావాలి. వీటికి నిరంతరం విద్యుత్ సరఫరా ఒక సమస్య అవుతుంది.

కొత్త ఉక్కు కర్మాగారాలకు విదేశీ పెట్టుబడిని ఆహ్వానించేందుకు కేంద్రం యోచిస్తోంది. కనుక ఈ పథకంలో కూడా విదేశీ సహకారం కోరవచ్చు [ఇ. పి. ఎ.]

పాదనవల్లి, ఆగస్టు 22

ఇక్కడకు 5 మైళ్ళ దూరంలో వున్న చింతల కోట గ్రామంలో గత గురువారం నాడు సంభవించిన అగ్నిప్రమాదంలో 30 పాకలు దగ్ధమైపోయాయి.

సుమారు రు 30 వేల విలువగల ఆస్తి నష్టం సంభవించింది.

అస్పృశ్యతా నిర్మూలన అవశ్యకత: ప్రధాని ఉద్ఘాటన

పాట్నా ఆగస్టు 22

అస్పృశ్యతను నిర్మూలించవలసిన అవశ్యకతను ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నొక్కి చెప్పారు

"అస్పృశ్యతపై విజయం" అన్న సదర్శనను విన్నయిక్కడ ప్రారంభిస్తూ అస్పృశ్యత మహా పాపం అనిఅన్నారు.

దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు అస్పృశ్యత ఒక కారణమని చెప్పారు గాంధీకి మరణానంతరం ఈ పాపపు దూరదారి నిర్మూలన పోరాటం వెనుకబడిందని అన్నారు. అయితే ఈ ఉద్యమం ఈ దూరదారిని నిర్మూలించడానికి దృఢసంకల్పంతో వుందని అన్నారు

సర్వోదయ కార్యకర్తలకు విజ్ఞప్తి

కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని వాటి సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని ప్రధాని సర్వోదయ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆ విధంగా అభివృద్ధి చెందిన గ్రామాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా వుండగలవని అన్నారు.

బీహారి సర్వోదయ కార్యకర్తల రెండవ రోజు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గాంధీకి బోధనలకు వ్యతిరేకంగా అతిగా మాట్లాడడం, వని చేయకపోవటాన్ని చెప్పుకున్నామని అస్పృశ్యతతో పని చేసి పలితాలను సాధించాల్సిన సమయం ఆసన్నమయిందని చెప్పారు.

తప్పుమాదే

మహాత్మా గాంధీ దేశానికి, దేశప్రజలకు చూపించిన మార్గం నుండి స్వాతంత్ర్యానంతరం ప్రక్కకు మళ్ళాం. ఇరుకు యితరులను నిందించి ప్రయోజనం లేదు.

రేడియో

బుధవారం . ఆగస్టు 24
శక 1899 . భాద్రపద 2

హైదరాబాదు—ఎ

ప్రసారము
0.00 వందేమాతరం: 6.55 సంక్షేప వార్తలు: 7.15 లలిత సంగీతం: కె.టి.కె మోహన్‌రాజు: 7.30 సంగీతరీక్షణ: 7.45 చిత్రసీమ: 8.30 ఎమ్ సీతారామానుజాచారి: గానం: 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
11.30 ప్రాథమిక పాఠశాలకు: 11.45 ఉన్నత పాఠశాలకు: 12.05 ఎమ్ సీతారామానుజాచారి: గానం: 12.40 చిత్రసీమ: 1.10 హిందీ పాఠం: 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.30 కార్మికుల కార్యక్రమం: 8.00 ఎస్. బాలదండపాణి: వీణ: 9.30 హరికథ, 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I
5.55 వందేమాతరం: 6.55 సంక్షేప వార్తలు: 7.15 జానపద గేయాలు: 7.30 పడిగిత శిక్షణ 7.45 చిత్రకథంగిజీ, 8.30 మంచిరాజు సత్యనారాయణమూర్తి: గానం. 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
11.30 ప్రాథమిక పాఠశాలకు: 11.45 ఉన్నత పాఠశాలకు. 12.05 మంచిరాజు సత్యనారాయణమూర్తి: గానం 1.10 వెలగుబాట, లలిత సంగీతం: 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.30 కార్మికుల కార్యక్రమం: 8.0 యువవాణి: 8.30 లలిత సంగీతం: 9.30 హరికథ: 10.30 ప్రసార సమాప్తి.

పొగాకుబోర్డు, గుంటూరు
వర్జీనియాపొగాకు పండించురైతులకు
రిజిస్ట్రేషన్‌కోసం ప్రకటన

పొగాకుబోర్డు 9-9-1977న హైదరాబాదు సమావేశంలో వర్జీనియా పొగాకు రైతుల సౌకర్యార్థమై పొగాకు బోర్డుతో రిజిస్ట్రేషన్ గడువుతేదీని 30-9-77 వరకు పొడిగించినది. దేశ విదేశీయమార్కెట్ లలో గిరాకీని దృష్టిలో పెట్టుకొని ఈసంవత్సరం వర్జీనియా పొగాకు విస్తీర్ణము 1.6 లక్షల హెక్టారులకు మించకుండా అదుపు చేయవలెననికూడ నిశ్చయించినది. కావున రిజిస్ట్రేషన్ నిమిత్తమై దరఖాస్తులు ముందుగా పంపినవారికి వారి భూమి అనుకూలతనుబట్టి ప్రాధాన్యత ఇవ్వబడును. వర్జీనియా పొగాకుపండించే రైతులందరుఇదిగమనించప్రార్థన

లక్ష్మీపురం,
గుంటూరు-2

డా॥ పి. కె. రామయ్య
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

శ్రీలలితామూవీస్ వాసవినారాయణగారు
నిర్మాత జి.జగదీశ్చంద్రప్రసాద్ అక్షరాలు
నిర్దోషి న్యాయం

"నాసహాయంతో మీబాధ్యతల పదవను ఒడ్డుకు తెచ్చుకున్నాడు నాపదవ అటూయిటూ కదల్లేక నట్టేటవుడు చెయ్యతోడిచ్చిగ లాగడానికి బదు. సాంతం నీటిలో ముంచేస్తానంటు ప్రతి యింట్లోళ్ళ ఎదుర్కొనే సవ

మార్కెట్ దరలు

విజయవాడ, ఆగస్టు 22

విజయవాడ అసిస్టంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 22-8-77 నాటి టోకు దరలు (క్వింటాల్‌నకు సంబంధించి అక్షరాలు, పన్నులు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కుపట్టు
విజయవాడ	161.66	95.00

బియ్యం

విజయవాడ	195.00	162.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	280.00	300.00
రాజమండ్రి	285-00	285.00
గుంటూరు	270.00	305.00
	పెసలు	శనగలు
విజయవాడ	202.00	200.00
రాజమండ్రి	230.00	—
గుంటూరు	20000	185.00

బెల్లం

	1 వ రకం	2 వ రకం
తాడేపల్లిగూడెం	—	—

ధనియాలు

గుంటూరు	600.00
విజయవాడ	650.00

మిర్చి

	1 వ రకం	2 వ రకం
గుంటూరు	725.00	600.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	—	—
కడప	632.00	—
సంగ్యాల	375.00	930.00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	800.00	900.00
పాలకొల్లు	740.00	800.00
రాజమండ్రి	625.00	750.00

వేరుశనగ

	నూనె	నూని
విజయవాడ	—	1003.00

చింతపండు

	1 వ రకం	2 వ రకం
విజయవాడ	3.0.00	290.00
బంగారం	619.00	వెండి 1182

బంగారం- వెండి

	కిలో బంగారం	కిలో వెండి
విజయవాడ	1162.00	620.00

మీ పంటలపై అధిక లాభాలు పొందండి...!



అందుకే
ఏరిస్ ఎగ్రోమిన్
ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం-
మీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి

- ఎగ్రోమిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారత దేశపు మొట్టమొదటి ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రోమిన్ నీటిలో కరుగుతుంది. ఇతర ఎగ్రో-కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.
- ఎగ్రోమిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది.
- ఎగ్రోమిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

ఇంకా వివరాలకు వ్రాసేందుకు:
ఏరిస్ ఎగ్రోవెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పి.బి. బాక్స్ నం. 9417, బొంబాయి 400 098

Grant 28 TL

డిస్ట్రిబ్యూటర్లు మహాలక్ష్మి అగ్రి ఎడ ఇండస్ట్రీస్, గుంటూరు-1. సి. హెచ్. యస్వయ్య&సన్స్, సికింద్రాబాదు-500003, యెదిరె ఆదిశేషయ్య కర్నూలు, పినకపూర్ఫ ఫెర్టిలైజర్స్, ఖమ్మం, జి. కొండారెడ్డి & కంపెనీ, మహబూబ్‌నగర్, విజయఎజన్సీస్ వరంగల్, కాపుదేను అగ్రో సీడ్స్, రాయచోటి, రైతు సీడ్స్ & అగ్రో సర్వీసెస్ మదనపల్లి; రామకృష్ణ ఫెర్టిలైజర్స్ నెల్లూరు, డీలర్లు పాయిదాబా ఎజన్సీస్, నిజామాబ